విశాలాంధ్ర
కృష్ణా జిల్లా

రంజాన్ వేళలు
ఇఫ్తార్ : శుక్రవారం సా॥ 6-21
సహరీ : శనివారం ఉ॥ 04-49

టిడ్కో ఇళ్లను లబ్ధిదారులకు స్వాధీనం చేయాలి

విశాలాంధ్ర-మచిలీపట్నం : టిడ్కో ఇళ్లను లబ్ధిదారులకు స్వాధీనం చేసి, బ్యాంకులో లబ్ధిదారులు తీసుకున్న రుణాలను రద్దు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని వ్యవసాయ కార్మిక సంఘం ప్రభుత్వాన్ని కోరారు. మచిలీపట్నం మోదుమూడి శ్రీహరిరావు భవనలో కృష్ణాజిల్లా వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో గురువారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా అధ్యక్షులు దగాని సంగీతరావు, కార్యదర్శి మేరుగు విజయకుమార్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో జగనన్న కాలనీలో మౌలిక వసతులు కల్పించాలని, అలాగే ఇనుము సిమెంటు ఇసుక ఉచితంగా సరఫరా చేయాలని కోరారు. జగనన్న ఇళ్ల నిర్మాణానికి ప్రతి లబ్ధిదారునికి ప్రభుత్వం ఇచ్చే రూ.1.80 లక్షలు సరిపోవని, దాన్ని రూ.5 లక్షలకు పెంచాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం డిమాండ్ చేసింది. రాష్ట్ర ప్రభుత్వం జోక్యం చేసుకొని సమస్యలను వెంటనే పరిష్కరించాలని బీకేఎంయూ, ఆంధ్ర వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రభుత్వానికి విన్నవించారు. ఈ సమావేశంలో సీపీఐ మచిలీపట్నం నియోజకవర్గ కార్యదర్శి లింగం ఫిలిప్ తదితరులు పాల్గొన్నారు.

గృహనిర్మాణాల్లో జిల్లా మొదటి స్థానం

విశాలాంధ్ర-మచిలీపట్నం : ఉగాది లక్ష్యాల సాధనకు సంబంధించి 13,873 లక్ష్యానికిగాను 14,004 గృహాల నిర్మాణాలు పూర్తి చేసి 101 శాతం లక్ష్యం సాధించి రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలిచినట్లు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కెఎస్. జవహర్ రెడ్డి తెలిపారు. అమరావతి సచివాలయం నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కెఎస్. జవహర్ రెడ్డి గురువారం జిల్లా కలెక్టర్లతో వీడియోకాన్ఫరెన్స్ నిర్వహించి రీసర్వే, హౌసింగ్, వ్యవసాయం, స్పందన తదితర అంశాలపై సమీక్షించారు. రీసర్వే సమీక్షలో సీసీఎల్ఏ సాయిప్రసాద్ కూడా పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా, జాయింట్ కలెక్టర్ డా. అపరాజిత సింగ్ అధికారులతో కలసి కలెక్టర్ బంగ్లా నుండి వీడియోకాన్ఫరెన్స్లో పాల్గొని జిల్లా ప్రగతి వివరించారు. జగనన్న లేఅవుట్లలో మౌలిక వసతుల అభివృద్ధికి సంబంధించి పూర్తి అయిన 14,004 గృహాల్లో 76 శాతం గృహాలకు విద్యుత్ సౌకర్యం, 74 శాతం గృహాలకు త్రాగునీటి సౌకర్యం కల్పించినట్లు తెలిపారు. గ్రామాల్లో మల్టీ పర్పస్ ఫెసిలిటీ సెంటర్లు (గోడౌన్స్) నిర్మించుటకు జిల్లాకు మొదటి దశలో 106, రెండవ దశలో 41 కేటాయించగా, 55 గ్రౌండింగ్గియ్యాయని, వీటిలో 33 హ్యాండోవర్ చేసినట్లు తెలిపారు. మత్స్యశాఖ ఆధ్వర్యంలో జిల్లాలో 200 మినీ ఫిష్ రీటైల్ ఔట్ లెట్స్ ఏర్పాటు లక్ష్యం కాగా, 39 గ్రౌండింగ్ అయ్యాయన్నారు. డాక్టర్ వైయస్ఆర్ చేయూత పథకం క్రింద రుణాలు అవసరమైన 7,798 మంది లబ్ధిదారులకుగాను, 4,950 మందికి బ్యాంకు రుణాలు మంజూరు కాగా 3,365 యూనిట్లు గ్రౌడింట్అయ్యాయని తెలిపారు. వ్యవసాయశాఖకు సంబంధించి నూరు శాతం ఈక్రాప్ బుకింగ్ పూర్తికాగా 96 శాతం ఈకేవైసీ పూర్తి అయినట్లు తెలిపారు. వైయస్ఆర్ యంత్ర సేవ పథకం క్రింద ఆర్బికే స్థాయిలో సి. హెచ్ సిలు (రైతు గ్రూపులు) ఏర్పాటుకు గ్రౌండింగ్ కు సంబంధించి 129 రైతు గ్రూపుల ఏర్పాటు లక్ష్యం కాగా 125 గ్రూపులు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. వీటిల్లో 77 గ్రూపులకు బ్యాంకు రుణాలు మంజూరు చేసినట్లు, 71 గ్రూపులకు వ్యవసాయ యంత్ర పరికరాలు అందజేసినట్లు తెలిపారు. రీసర్వేకు సంబంధించి జిల్లాలో రీ సర్వే పూర్తి అయిన గ్రామాల్లో భూహక్కు పత్రాల పంపిణీకి సంబంధించి 33,190 లక్ష్యానికిగాను 32,574 భూహక్కు పత్రాలు జనరేట్ చేసి పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. సర్వే పూర్తి అయిన భూములకు సరిహద్దురాళ్ల ఏర్పాటుకు సంబంధించి ఇప్పటిదాకా 38,841 సరిహద్దు రాళ్ల ఏర్పాటు చేసినట్లు తెలిపారు. డి. ఆర్వో ఎం. వెంకటేశ్వర్లు, ఏడి సర్వే గోపాల్రాజ్, డిఆర్డిఎ పిడి పి.ఎస్ఆర్ ప్రసాద్, జిల్లా వ్యవసాయాధి కారి మనోహరరావు, డిపివో నాగేశ్వరనాయక్, జిల్లా సహకారశాఖాధికారి ఫణికుమార్ తదితరులు వీడియో కాన్ఫరెన్సులో పాల్గొన్నారు.

జగన్, కొడాలిలకు బుద్ధి చెప్పేలా
13న చంద్రబాబు రోడ్‌షో

విశాలాంధ్ర-గుడివాడ : రాష్ట్ర ప్రయోజనాలను తాకట్లు పెట్టి 5కోట్ల మంది ఆంధ్రులను మోసం చేస్తు రాష్ట్రాన్ని అప్పుల ఆంధ్రప్రదేశ్గా మార్చిన జగన్మోహనరెడ్డి, గుడివాడలో క్యాసీనో సెంటర్ను పెట్టి పరువు తీసిన కొడాలి నానికి బుద్ధి చెప్పే విధంగా గుడివాడలో ఈ నెల 13న మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు రోడ్డుషోను నిర్వహిస్తున్నట్లు మాజీ మంత్రులు దేవినేని ఉమామహేశ్వరరావు, కొల్లు రవీంద్ర, మాజీ ఎంపి కొనకళ్ళ నారాయణ, మాజీ ఎమ్మెల్యేలు బొడే ప్రసాద్, రావి వెంకటేశ్వరరావులు పిలుపు నిచ్చారు. గురువారం స్థానిక టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ మన అన్ని రంగాలు పూర్తిగా నిర్వీర్యం చేసి పాలన సాగిస్తున్న జగన్మోహనరెడ్డికి రోజులు దగ్గర పడ్డాయన్నారు. మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ నెల 12, 13, 14 తేదీలలో ఉభయ కృష్ణజిల్లాలో రాష్ట్రాని ఇదేమి ఖర్మ అనే కార్యక్రమంలో భాగంగా రావడం జరుతుందన్నారు. 12వ తేది నూజీవీడులో సభలో 13వ తేది సాయంత్రం 4గం॥లకు గుడివాడలో జరిగే రోడ్డు షోలో పాల్గొని సభను నిర్వహించడం, 13వ తేది రాత్రికి నిమ్మకురులో బసచేసి 14వ తేది మచిలీపట్నంలోని కోనేరు సెంటర్లో బహిరంగ సభలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ సభలకు టిడిపి శ్రేణులు, అభిమానులు, మహిళాలు భారీ సంఖలో పాల్గొన్ని విజయవంతం చేయాలన్నారు. ఈ సమావేశంలో టిడిపి నాయకలు కాగితం కృష్ణప్రసాద్, వర్ల కుమార్రాజా, కమ్మిలి విఠల్, చల్లగుళ్ళ శోభనాద్రిచౌదరి, పట్టణ,రూరల్ మండలల అధ్యక్షులు దింట్యాల రాంబాబు, వాసే మురళీ, యార్లగడ్డ సుధారాణి, తదితరులు పాల్గొన్నారు.

పరీక్షా కేంద్రాలను పరిశీలించిన సీఐ నారాయణ

విశాలాంధ్ర-కూచిపూడి : మొవ్వ మండలంలో పదవ తరగతి పరీక్షా కేంద్రాలను గురువారం పామర్రు సీఐ ఎన్వి నారాయణ పరిశీలించారు. ఆరు హైస్కూల్లో కొనసాగుతున్న ఏడు పరీక్షా కేంద్రాలలో హిందీపరీక్షకు 578మందికి నలుగురు గైర్హాజరైనారు. కాజ పరీక్షా కేంద్రంలో59 మంది, కోసూరు (ఓ ఎస్ ఎస్ సి) పరీక్షా కేంద్రంలో 89 మంది, పెదసనగల్లు పరీక్షా కేంద్రంలో 77 మంది, మొవ్వ ఏ కేంద్రంలో 125 మందికి ఒక విద్యార్థి గైర్హాజరవగా 124 మంది, మొవ్వ బి కేంద్రం(ఒకేషనల్)లో 112 మందికి ఇద్దరు ఆబ్సెంట్ కావడంతో 110 మంది, కూచిపూడి పరీక్షా కేంద్రంలో 65 మంది, నిడుమోలు పరీక్షా కేంద్రంలో 51 మందికి ఒకరు గైర్హాజరవగా 50 మందిపరీక్షలు రాసినట్లు మండల విద్యాశాఖ అధికారి నారాయణ పాలెం శివ శంకర్ రావు వెల్లడి చేశారు.

9న ఏఐవైఎఫ్ సమావేశం

విశాలాంధ్ర-గన్నవరం : ఈ నెల 9వ తేదీన గన్నవరం నియోజకవర్గ యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం సాయంత్రం 4 గంటలకు గన్నవరం నియోజకవర్గ సీపీఐ కార్యాలయంలో జరుగుతుందని సీపీఐ గన్నవరం నియోజకవర్గ కార్యదర్శి పెద్దు వాసుదేవరావు తెలిపారు. ఈ సమావేశానికి సీపీఐ రాష్ట్ర, జిల్లా నాయకులు పాల్గొంటారని వాసుదేవరావు తెలిపారు.

బైకును ఢీకొన్న కారు
ఇద్దరికి తీవ్ర గాయాలు

విశాలాంధ్ర-గుడివాడ : స్థానిక విజయవాడ రోడ్డులోని స్థానిక లక్ష్మిరామా సెంటర్లో వద్ద బైకును కారు ఢీ కోట్టిన సంఘటనలో ఇరువురికి తీవ్ర గాయాలు అయిన సంఘటన గురువారం చోటుచేసుకుంది. సేకరించిన వివారల ప్రక్రారం స్థానిక విజయవాడ రోడ్డులోని లక్ష్మీరామ సెంటర్లో రాంగ్ రూట్లో వేగంగా వచ్చిన కారు ద్విచక్ర వాహనాన్ని ఢీకొనడంతో ఇరువురికి తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రులు మండవల్లి మండలం చావలిపాడుకు చెందిన అక్షయ్, నవీన్గా పోలీసులు గుర్తించారు. చావలపాడు నుండి విజయవాడ అమ్మవారి గుడికి పాదయాత్రగా వెళుతున్న బృందానికి అక్షయ్, నవీన్ అల్పాహారం తీసుకెళ్తుండగా ఈ ప్రమాదం జరిగినట్లు సహచరులు తెలిపారు. ఈ ప్రమాదంలో గాయపడిన ఇద్దరిని ప్రభుత్వం అసుపత్రికి తరలించగా చికిత్సలు అందించిన వైద్యులు ఇరువురి పరిస్థితి విషమంగా ఉందని, మైరుగైన వైద్య నిమిత్తంగా విజయవాడ తరలించారు.

పేద విద్యార్థులకు మంచి భవిష్యత్

విశాలాంధ్ర-చల్లపల్లి : ఎన్టీఆర్ మెడల్ స్కూల్లో చదువుకునే పేద విద్యార్థులకు మంచి భవిష్యత్ అందించేలా, ప్రత్యేకించి బాలికా విద్య, మహిళా సాధికారితకు ఎన్టీఆర్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి కృషి చేస్తున్నారనీ, ట్రస్ట్ సేవలను మరింత విస్తృతంగా చేసేలా ప్రణాళికలు రూపొందించినట్లు ఎన్టీఆర్ ట్రస్ట్ సీఈవో, మాజీ ఐపీఎస్ అధికారి కె.రాజేంద్ర కుమార్ తెలిపారు. చల్లపల్లి మండలం పాగోలులోని ఎన్టీఆర్ మోడల్ స్కూల్ను ఆయన గురువారం మధ్యాహ్నం సందర్శించారు. విద్యార్థులతో ముచ్చటించిన ఆయన విద్యా విషయాలపై, వసతి సౌకర్యాలపై మాట్లాడారు. మెస్లో భోజన సౌకర్యం గురించి విచారించి పిల్లలతో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా రాజేంద్రకుమార్ మాట్లాడుతూ, ప్రతి నెలా విద్యార్థుల అభ్యసనా సామర్థ్యం పరిశీలిస్తామ న్నారు. ఎన్టీఆర్ మోడల్స్కూల్లో చదువుకున్న పేద విద్యార్థులు భవిష్యత్తులో మంచిపౌరు లుగా ఎదిగి దేశానికి సేవచేయాలన్నదే ట్రస్ట్ లక్ష్యమని ఆ దిశగా మంచి విద్యను అందిస్తున్నామన్నారు. విద్యతోపాటు వైద్యం, సేవారంగాల్లోనూ ట్రస్ట్ అనేక సేవలందిస్తోందన్నారు. కోవిడ్ సమయంలో, విపత్తుల సమయాల్లో ఎన్నో సేవలు అందించామని తెలిపారు. మోడల్ స్కూల్స్ నిర్వహణతోపాటు నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించి జాబ్మేళాల ద్వారా యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నట్లు చెప్పారు. రానున్న రోజుల్లో ట్రస్ట్ కార్యకలాపాలు మరింతగా పెరుగుతాయన్నారు. చంద్రబాబు ఆలోచనతో న్యూట్రిఫుల్ అప్లికేషన్ డెవలప్ చేశాం విజనరీ లీడర్, మాజీ సీఎం నారా చంద్రబాబునాయుడు ఆలోచనతో ప్రివెంటివ్ హెల్త్కేర్ కార్యక్రమంలో భాగంగా ప్రజల ఆరోగ్యభద్రతకు న్యూట్రిఫుల్ అప్లికేషన్ను అందుబాటులోకి తీసుకువచ్చినట్లు సీఈవో తెలిపారు.

ఇప్పటికే 28వేలకుపైగా ప్రజలు యాప్ను ఉపయోగిస్తున్నారనీ, మరింతగా వినియో గించుకోవాలని కోరారు. ఉత్తమ ఫలితాలు సాధించాలి విద్యార్థులతో ముఖాముఖి ఎన్టీఆర్ ట్రస్ట్ సహకారాన్ని సద్వినియోగం చేసుకుని పట్టుద లతో చదువుకుని ఉత్తమ ఫలితాలు సాధించాలని సీఈవో రాజేంద్రకుమార్ తెలిపారు. వేసవి సెలవులను తర్వాత చదువులకు ఉపయోగపడేలా చూసుకోవాలని తెలిపారు. విద్యలో రాణించి ఉత్తమ పౌరులుగా సమాజానికి ఉపయోగపడాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ ప్రతినిధి రాజీవ్ రెడ్డి, ప్రిన్సిపాల్ మదుసూధనరావులు పాల్గొన్నారు.

పేద వర్గాలకు వైద్య సేవలు మరింత చేరువ

విశాలాంధ్ర-పెనమలూరు : పేద వర్గాల ప్రజలకు వైద్య సేవలు మరింత చేరువ చేయడమే ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమని జిల్లా కలెక్టర్ పి. రంజిత్ భాష పేర్కొన్నారు. గురు వారం సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. దీనిలో భాగంగా వర్చువల్ గా జిల్లా కలెక్టర్ పి. రంజిత్ భాష, పెనమలూరు శాసనసభ్యులు కొలుసు పార్థసారథితో కలిసి మండలంలోని వణుకూరు గ్రామంలో ఆయుష్మాన్ భారత్ హెల్త్ వెల్నెస్ సెంటర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల్లోని పేద వర్గాల ప్రజలకు ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం ద్వారా వైద్య సేవలు మరింత అందుబాటులోకి తెచ్చిందన్నారు. జిల్లాలో 104 వాహనాలు 34 ఉన్నాయని, ప్రతి గ్రామానికి పర్యటన షెడ్యూలు వేసుకొని ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, వైద్యాధికారులు గ్రామాల్లో ప్రతి ఇంటికి కచ్చితంగా వచ్చి ఆరోగ్య పరిస్థితులను తెలుసుకొని కావలసిన మందులు అందజేస్తారన్నారు. ఇది ఆదర్శవంతమైన కార్యక్రమమని వైద్య ఆరోగ్యశాఖ ఎంతో అంకితభావంతో సేవలు అందించాలన్నారు. బాలింతలు, గర్భవతులు, వృద్ధులు, చిన్నారుల పట్ల ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఈ సందర్భంగా కొలుసు పార్థసారథి మాట్లాడుతూ ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం వైద్యరంగంలో ఒక విప్లవాత్మకమైన కార్యక్రమమని కొనియాడారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా చరిత్రలో నిలిచిపోయే విధంగా ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి శ్రీకారం చుట్టారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వైద్యం విద్య రంగాలకు అత్యధిక ప్రాధాన్యతనిస్తోందన్నారు. అనంతరం కొంతమంది వ్యాధిగ్రస్తులకు జిల్లా కలెక్టర్ శాసనసభ్యులు మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ గీతాబాయి, ఉయ్యూరు ఆర్డిఓ విజయ్ కుమార్, డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ రవికుమార్, ఎంపీడీవో సునీత శర్మ, తహసిల్దార్ సతీష్, వైద్యాధికారి రవి, జడ్పిటిసి బి కోటేశ్వరమ్మ, సర్పంచ్లు విజయలక్ష్మి, సంగేపు శ్రీనివాసరావు తదితర అధికారులు, స్థానిక నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

వైసీపీ సభ్యత్వానికి, పదవికి బోస్ రాజీనామా

విశాలాంధ్ర-ఘంటసాల: మండలం పరిధిలోని తాడేపల్లి గ్రామానికి చెందిన పరుచూరి సుభాష్ చంద్రబోస్ గురువారం వైసిపి సభ్యత్వానికి పదవికి రాజీనామా చేశారు. ఈ సందర్భంగా విలేకరులతో బోస్ మాట్లాడుతూ ముందు చూపు లేని ప్రభుత్వ విధానాలతో అసంతృప్తిని వ్యక్తపరుస్తూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యత్వానికి జిల్లా ప్రధాన కార్యదర్శి పదవీకి రాజీనామా చేసినట్లు తెలిపారు. మొదటి నుంచి కాంగ్రెస్ పార్టీలో ఉంటూ వైఎస్సార్ అందించిన సంక్షేమ పాలన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి అందిస్తారంటే, ప్రభుత్వం ప్రజలను నిలువునా మోసం చేస్తుందంటూ ఆవేదన చెందారు. పేద ప్రజల అభ్యున్నతి కోరని ఈ ప్రభుత్వ విధానాలు ఎంతో బాధిస్తున్నాయన్నారు. తన రాజీనామా పత్రాన్ని పార్టీ కార్యాలయంకు పంపిస్తునట్టు తెలిపారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రతిపక్షంలో ఉండగా ప్రజా సమస్యలు తెలుసుకొని సంక్షేమ పాలనందించాలని సదుద్దేశంతో మొదలుపెట్టటం అదే ప్రజా సంకల్పయాత్ర లో ఇడుపులపాయ నుంచి ఇచ్చాపురం వరకు ఆయనతోపాటు పరుచూరి పాదయాత్ర కూడా చేయడం విశేషం.

'ఫ్యామిలీ డాక్టర్' ప్రారంభం

విశాలాంధ్ర-కూచిపూడి : మొవ్వ మండలంలో గురువారం నుంచి ఫ్యామిలీ డాక్టర్ ప్రోగ్రాం కార్యక్రమాన్ని అధికారికంగా ప్రారంభించారు. మండలంలోని అయ్యంకిలో ఉదయం పూట ప్రారంభమైన ఈ కార్యక్రమంలో జడ్పిటిసి రాజులపాటి పార్వతి, సర్పంచ్ నాగనబోయిన సునీల్ కుమార్, కార్యదర్శి ఎడివిఎల్ ప్రసాద్ పాల్గొనగా వైద్య నిపుణులు డాక్టర్ సిహెచ్ రాజేశ్వరి 65 మందిరోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. వైయస్సార్ విలేజ్ హెల్త్ క్లినిక్ లో ఫ్యామిలీ ఫిజీషియన్/104 క్యాంపులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారితో పాటు సూపర్వైజర్ బి విజయ్ కుమార్, హెచ్.వి. విజయ దుర్గ, ఎం ఎల్ హెచ్ పి సంధ్య, ఏఎన్ఎం ఎం జ్యోతి, డీఈవో. కె కోమలి, డ్రైవర్ రవీంద్ర, ఆశా వర్కర్స్ నవీన, అమ్మాజీ తదితరులు పాల్గొన్నారు మధ్యాహ్నం నుంచి భట్ల పెనుమర్రు గ్రామంలో నిర్వహించిన ఈ ప్రోగ్రాంలో కార్యదర్శి దేగలర్ఝూన్సీ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

షెడ్యూలు-I
ఫారం-A
బహిరంగ ప్రకటన
(ఇన్‌సాల్వెన్సీ అండ్ బ్యాంక్రప్టీస్ బోర్డ్ ఆఫ్ ఇండియా (ఇన్‌సాల్వెన్సీ రెజల్యూషన్ ప్రాసెస్ ఫర్ కార్పొరేట్ పర్సన్స్) రెగ్యులేషన్స్, 2016లోని రెగ్యులేషన్ 6 క్రింద)
M/s.శ్రీవెన్ ఇన్ఫోకామ్ లిమిటెడ్ యొక్క ఋణదాతల సమాచారం కొరకు

సంబంధిత వివరములు		
1.	కార్పొరేట్ డెటార్ పేరు	M/s.శ్రీవెన్ ఇన్ఫోకామ్ లిమిటెడ్
2.	కార్పొరేట్ డెటార్ యొక్క ఇన్‌కార్పొరేషన్ తేది	13-12-2001
3.	కార్పొరేట్ డెటార్ క్రింద ఇన్‌కార్పొరేషన్ / నమోదిత అథారిటీ	రిజిస్ట్రార్ ఆఫ్ కంపెనీస్, తెలంగాణ రాష్ట్రం, హైదరాబాద్
4.	కార్పొరేట్ డెటార్ యొక్క కార్పొరేట్ గుర్తింపు సంఖ్య / పరిమిత రుణ గుర్తింపు సంఖ్య	U72200TG2001PLC038202
5.	కార్పొరేట్ డెటార్ నమోదిత కార్యాలయం మరియు ప్రిన్సిపల్ (ఏదైనా) కార్యాలయ చిరునామా :	రిజిస్టర్డ్ ఆఫీస్: ఫ్లాట్ నెం.201, హెచ్.నెం. 7-1-396/2/10/1/201, శ్రీ వెంకట్ రెసిడెన్సీ బికె గూడ, హైదరాబాద్-500018, తెలంగాణ.
6.	కార్పొరేట్ డెటార్‌కు సంబంధించి దివాలా ఉత్తర్వు ప్రారంభ తేది	31.03.2023
7.	దివాలా తీర్మానం ప్రాసెస్‌కు సుమారుగా ముగింపు తేదీ	05.04.2023
8.	మధ్యంతర దివాలా పరిష్కార నిపుణునిగా వ్యవహరిస్తున్న దివాల నిపుణుల యొక్క పేరు మరియు నమోదిత నెం.	కృష్ణమోహన్ గొళ్ళమూడి IBBI/IPA-003/IP-N00161/2018-19/11952
9.	బోర్డుతో నమోదు చేయబడిన ప్రకారము మధ్యంతర దివాలా పరిష్కార నిపుణుల యొక్క చిరునామా మరియు ఈమెయిల్ ఐడి	ఫ్లాట్ నెం.107, మౌర్య టవర్స్, హెచ్.నెం.1-9-648/107, అడిక్‌మెట్ రోడ్డు, విద్యానగర్, హైదరాబాద్-500 044. krishnamohangollamudi@gmail.com
10.	మధ్యంతర దివాలా పరిష్కార నిపుణులకు ఉత్తర ప్రత్యుత్తరముల కొరకు ఉపయోగించబడు చిరునామా మరియు ఈమెయిల్ ఐడి	F26, రాఘవరత్న టవర్, చిరాగ్ అలీ లైన్, అబిడ్స్, హైదరాబాద్-500 001. ip.sreeveninfocom@gmail.com
11.	క్లెయిమ్స్ దాఖలు కొరకు ఆఖరి తేదీ	19.04.2023
12.	మధ్యంతర దివాలా పరిష్కార నిపుణులచే నిర్ధారించబడిన సెక్షన్ 21లోని ఉప సెక్షన్ (6ఎ) యొక్క నిబంధన (బి) క్రింద ఋణదాతల యొక్క వర్గీకరణ	క్లాస్(లు) యొక్క పేరు: వర్తించదు
13.	ఒక్కొక్క క్లాస్‌లో రుణదాతల యొక్క అధీకృత ప్రతినిధులుగా వ్యవహరిస్తున్న మధ్యంతర దివాలా నిపుణులుగా గుర్తించబడిన వారి పేర్లు (ఒక్కొక్క క్లాస్‌లో మూడు పేర్లు)	1.) 2.) వర్తించదు 3.)
14.	ఎ) సంబంధిత ఫారములు మరియు బి) అధీకృత ప్రతినిధుల వివరములు లభ్యమగు ప్రదేశం	వెబ్‌లింక్ : https://ibbi.gov.in/home/downloads IBBI క్రింది ఫామ్స్ (ఇన్‌సాల్వెన్సీ అండ్ బ్యాంక్రప్టీస్ బోర్డ్ ఆఫ్ ఇండియా (ఇన్‌సాల్వెన్సీ రెజల్యూషన్ ప్రాసెస్ ఫర్ కార్పొరేట్ పర్సన్స్) రెగ్యులేషన్స్, 2016 భౌతిక చిరునామా : వర్తించదు

ఈ ప్రకటన ద్వారా తెలియజేయునది ఏమనగా M/s.శ్రీవెన్ ఇన్ఫోకామ్ లిమిటెడ్ యొక్క కార్పొరేట్ దివాలా పరిష్కార ప్రక్రియను ప్రారంభించుటకు 31-03-2023 తేదీన (5 ఏప్రిల్ 2023వ ఆర్డర్ అప్‌లోడ్ చేయబడింది) నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్, హైదరాబాద్ బెంచ్ I వారు ఉత్తర్వులు జారీచేసినారు.
ఎంట్రీ నెం.10 పై తెలిపిన చిరునామా వద్ద ఇంటెరిమ్ రెజల్యూషన్ ప్రొఫెషనల్‌కు 19.04.2023న లేదా అలోగా రుజువులతో తమ క్లెయిమ్స్ దాఖలు చేయవలసిందిగా M/s.శ్రీవెన్ ఇన్ఫోకామ్ లిమిటెడ్ క్రెడిటార్లను కోరబడుచున్నారు. ఫైనాన్షియల్ క్రెడిటార్లు వారి క్లెయిములను ఎలక్ట్రానిక్ విధానం ద్వారా మాత్రమే, రుజువులతో దాఖలు చేయవలెను. ఇతర క్రెడిటార్లందరూ స్వయంగా లేదా తపాలా ద్వారా లేదా ఎలక్ట్రానిక్ విధానంలో రుజువులతో క్లెయింలు దాఖలు చేసుకోవచ్చును. క్రమ సంఖ్య 12 లో తెలిపిన వివరాల ప్రకారం వర్గీకరించబడిన ఆర్థిక ఋణ దాతలు ఎవరైనా ఉన్నచో వారు క్రమ సంఖ్య 13 లో తెలిపిన వివరాల ప్రకారం ముగ్గురు దివాలా నిపుణుల నుంచి ఒకరిని ఫారం-CA ద్వారా వారి వర్గానికి అధీకృత ప్రతినిధి గా వ్యవహరించుటకు ఎంపిక చేసుకొనవచ్చును. (వర్తించదు). తప్పుడు సమాచారం లేదా అసంబద్ధ సాక్ష్యములు దాఖలు చేసినచో జరిమానాలు విధించబడును.

తేది : 07.04.2023 | సం/- కృష్ణమోహన్ గొళ్ళమూడి, మధ్యంతర దివాలా పరిష్కార నిపుణులు
ప్రదేశం : హైదరాబాద్ | M/s.శ్రీవెన్ ఇన్ఫోకామ్ లిమిటెడ్, Mob:9573622744

ప్రకటన

నా క్లయింటు మరియు కృష్ణా జిల్లా, విజయవాడ కాపురస్తులు అయిన కుంభం (లేటు) సుబ్బారావు గారి కుమారుడు కుంభం ఏడుకొండలు యొక్క సంజాయిషీ పొంది యావన్మందికి తెలియచేయునది ఏమనగా, దిగువ షెడ్యూలాస్తిని నా క్లయింటు ది. 12.02.2021 వ తేదీన మొవ్వ సబ్ రిజిస్ట్రారు వారి ఆఫీసులో రిజిస్టరు కాబడిన రిజిష్టరు పార్టీషను దస్తావేజు నెం.358/ 2021 ద్వారా సంక్రమించియున్నది. సదరు పార్టీషను నా క్లయింటుకు మరియూ వారి తల్లి మరియూ వారి సోదరుడు మధ్య జరిగియున్నది. దిగువ తెలిపిన షెడ్యూలాస్తిని నా క్లయింటు తాతగారైన కుంభం సోమయ్య గారు ది.06-06-1997వ తేదీన జన్ను ఏడుకొండలు గారి వద్ద పామర్రు సబ్ రిజిస్ట్రారు వారి ఆఫీసులో రిజిస్టరు కాబడినట్టి విక్రయు దస్తావేజు నెం.767/1997 ద్వారా కొనుగోలు చేసియున్నారు. దరిమిలా కుంభం సోమయ్య గారు ఇంటస్టేటుగా కాలం చేసిన దరిమిలా దిగువ షెడ్యూలాస్తిని వారి కుమారుడైన కుంభం సుబ్బారావు గారికి సంక్రమించియున్నట్టి స్థితిలో వారు కూడా ది. 05-02-1994వ తేదీన కాలం చేసియు న్నారు. దరిమిలా కుంభం సుబ్బారావు గారి మరణానాం తరం వారికి భార్యయున్నూ నా క్లయింటుకు తల్లి అయినటువంటి కుంభం. రామమ్మ గారు మరియూ నా క్లయింటు, వారి సోదరుడు కలశి పై తెలిపిన పార్టీషను దస్తావేజు ద్వారా వారి ఆస్తులను విభజించుకోగా దిగువ షెడ్యూలాస్తి నా క్లయింటుకు సంక్రమించియున్నదని సదరాస్తికి వారే పూర్తి హక్కుదారుడునని నా క్లయింటు తెలియచేసియున్నారు మరియూ దిగువ షెడ్యూలాస్తిపై ఋణము పొందగోరు నిమిత్తము నా క్లయింటు బ్యాంకులను సంప్రదించుట జరుగుచున్నది. కనుక ఈ దిగువ షెడ్యూలు ఆస్థిపై ఎవరికైనా వారసత్వ రీత్యా గాని, ఇతరులు గాని ఏట్టి క్లెయిములు గాని, అభ్యంతర ములు గాని ఉన్న యెడల ఈ దిగువ అడ్రసుకు ప్రకటన తేదీ నుండి 7 రోజులలోపు వ్రాత పూర్వకంగా తెలియజేయవలెను. దరిమిలా వచ్చు అభ్యంతరములు నా క్లయింటు యొక్క విక్రయులావాదేవీ లను బైండు చేయజాలవనిన్నీ మరియూ ఈ ఆస్తిని నిష్పేచీగా భావింతురని ఇందుమూలముగా తెలియ జేయుటమైనది.
షెడ్యూలు: కృష్ణాజిల్లా, పామర్రు సబ్ రిజిస్ట్రారు వారి యిలాకా పసుమర్రు గ్రామ రెవిన్యూ, పంచాయతీ ఏరియాలో చేరియున్నట్టి రీ. సర్వే నెం. 498-2, సమీప డోర్ నెం.4-50 గా గల ప్రస్తుత డోర్ నెం.8-44, అసెస్మెంటు నెం.577 దాఖలా చ.గ. 215.0 లు ఆస్తికి **హద్దులు: తూర్పు:** కుంభం రామ్ ప్రసాద్ గారి స్థలము, **దక్షిణం:** మర్రెడ్డి వెంకటరెడ్డి గారి స్థలము, **పడమర:** పంటబోదు, **ఉత్తరం:** పంచాయతీ రోడ్డు. యీ హద్దుల మధ్య చ.గ.215.0 లు లేక చ.మీ. 179.76 లు స్థిరాస్తి స్థలము అందు నిర్మించియున్న ఆర్.సి.సి. కట్టడములతో సహా...

సి.యస్.యస్.ఆర్. వేణుగోపాల్,
అడ్వకేట్,
2వఫ్లోరు, 26-20-15, స్వామి వీధి,
విజయవాడ | విజయవాడ-3
తేది.06.04.2023 | ఫోన్ నెం. 9848234515

వరికుప్పలను పరిశీలించిన అధికారులు

విశాలాంధ్ర-కూచిపూడి : మొవ్వ మండలంలో ఖరీఫ్ సీజన్లో సాగై నేటికీ నూర్పిడి జరగని వరికుప్పలను గురువారం జిల్లా, మండల స్థాయి అధికారులు పరిశీలించి నివేదికను జిల్లా జాయింట్ కలెక్టర్కు సమర్పించారు. నెలాఖరుతో ధాన్యం కొనుగోలు కేంద్రాలను మూసివేయడంతో కుప్పలు నూర్చాల్సిన రైతులు పలువురు మండల రెవెన్యూ అధికారులకు, ప్రజా ప్రతినిధులకు తమ పరిస్థితిని మొరపెట్టుకు న్నారు. దీనితో వారి ద్వారా సమాచారాన్ని తెలుసుకున్న జేసీ సచివాలయ పరిధిలో గల నూర్పిడికాని కుప్పలు వివరాలు సేకరించడానికి నియమించారు. దీనితో అధికారులు మండలంలోని పొలాలకు వెళ్లి క్షేత్రస్థాయి పరిశీలనచేశారు. దీనిలో భాగంగా భట్లపెనుమర్రు ఆర్బి కేంద్రానికి ముదా డిప్యూటీ కలెక్టర్ (మచిలీపట్నం) సరళావతి సచివాలయ వ్యవసాయ సహాయకురాలు ప్రత్యుషతో కలసి నూరుస్తున్న పొలాలు, నూర్పిడి కావాల్సిన వరికుప్పల వివరాలను సేకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో 3,696 ఎకరాలలో వరి కుప్పలు నూరుపూడి కావాల్సి ఉందని, వాటి ద్వారా దిగుబడులు లభించే ధాన్యం9,209 మెట్రిక్ టన్నులుంటుందని వివరించారు.

IN THE COURT OF PRL, JUNIOR CIVIL JUDGE AT VIJAYAWADA

O.S.NO. 720/2021

BETWEEN:-
CANARA BANK BRANCH , NTR CIRCLE VIJAYAWADA, REPTD. BY ITS CHIEF MANAGER
- PLAINTIFF
AND
Tahar Abbas And Another
- DEFENDANTS

1st Defendant:- Tahar Abbas, S/o. Kareem Baig, Muslim, Prop: S.K.Enterprises, residing at Flat No. 101, Satya Enclave, Near Vinayaka Temple, Tadigadapa Village, Penamaluru Mandal, Krishna District.

Please take Summons that the above Suit is filed against you and the same is posted on 19-04-2023 for your appearance.

Therefore you are hereby directed to appear on 19-04-2023 at 10.30 A.M, either in Person or through your Advocate before the Honourable Court and in default the matter will be decided exparte.
(BY ORDER OF THE HONOURABLE COURT)

MD.HAYAD, B.Com., B.L.,
ADVOCATE
#41-9-18, L.R.K. Towers, SF-2, 2nd Floor, Ramalayam Street, Naidupeta, Krishna lanka, Vijayawada-13.

విజయవాడ రైల్వే డివిజన్ రికార్డు స్థాయి ఆదాయం

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : విజయవాడ రైల్వే డివిజన్ చరిత్రలో ఇప్పటి వరకు ఎప్పుడూ లేనంతగా రికార్డు స్థాయి ఆదాయం ఆర్జించిందని డిఆర్ఎం శివేంద్ర మోహన్ తెలిపారు. విజయవాడ డివిజనల్ వార్షిక పనితీరుపై గురువారం కాన్ఫరెన్స్ హాల్లో విలేకరుల సమావేశం నిర్వహించి వివరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2022-23 ఏడాదిలో విజయవాడ రైల్వే డివిజన్ 5306.58 కోట్ల ఆదాయం అర్జించి ఇప్పటి వరకు ఎప్పుడూ లేనంతగా రికార్డు స్థాయి ఆదాయం ఆర్జించిందన్నారు. అలాగే ప్రయాణికుల రవాణాతో 1246.82 కోట్లు, సరకు రవాణాలో భారతీయ రైల్వేలో 12.125 టన్నులతో రెండవ అత్యధిక ఇంక్రిమెంటల్ లోడింగ్ని సాధించింది.సరకు ద్వారా 3912.15 కోట్లు ఆదాయం వచ్చిందన్నారు. డివిజన్లో గత ఏడాది డబ్లింగ్, ట్రిప్లింగ్ ,ఎలక్ట్రిఫికేషన్ సహా పలు పెండింగ్ పనులు పూర్తి చేశాం అన్నారు.దేశంలో మిగిలిన డివిజన్ల కంటే విజయవాడ డివిజన్ అత్యుత్తమ ప్రగతి సాధించిందన్నారు.గత ఏడాదిలో 61.518 మిలియన్ల ప్రయాణికులను గమ్య స్థానాలకు చేరవేసిందన్నారు. అమృత్ ప్రాజెక్టులో భాగంగా డివిజన్ లో 15-20 రైల్వే స్టేషన్లను వచ్చే ఏడాది లోగా అభివృద్ధి చేస్తామన్నారు. ఈ సమావేశంలో ఏడిఆర్ ఎం (ఇన్ఫ్రాస్ట్రక్చర్) డి.శ్రీనివాసరావు, ఏడిఆర్ఎం (ఆపరేషన్స్)ఎం.శ్రీకాంత్, సీనియర్ డీసీఎం వి.రాంబాబు, సీనియర్ డిఓఎస్ (కో-ఆర్డినేటర్) ఈ.శాంతారామ్, సీనియర్ డిఎస్‌సి వల్లేశ్వర బాబుజీ తోకల, డిఓఎమ్ సి.హెచ్. ప్రదీప్, అధికారులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ పనులు ప్రారంభం

విశాలాంధ్ర-అవనిగడ్డ : జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులను సర్పంచ్ పి.ఎస్.వి.ఎల్.ప్రసాద్ ప్రారంభించారు. అశ్వరావుపాలెం గ్రామంలో గురువారం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం క్రింద చెపట్టాల్సిన పనులను సర్పంచ్ ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎం.పి.టి.సి కటికల వసంత్ కుమార్, గ్రామ ఉపసర్పంచ్ యక్కటి నాగరాజు, ఫీల్డ్ అసిస్టెంట్ తుంగల వెంకటేశ్వరరావు, పనికి ఆహార పథకం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ కాంట్రాక్ట్ స్వీపర్ కు గాయాలు

విశాలాంధ్ర-అవనిగడ్డ : పంచాయితీ కాంట్రాక్ట్ స్వీపర్కు గాయాలు. పంచాయితీ కార్యాలయంలో కాంట్రాక్ట్ స్వీపర్ గా విధులు నిర్వహిస్తున్న బత్తుల బాపనమ్మ విధి నిర్వాహణలో భాగంగా గురువారం ఉదయం లంకమ్మ అమ్మవారి ఆలయ ప్రాంగణం శుభ్రం చేసే పనిలో ముందుకు పడిపోవడంతో చేతి ఎముక చిట్లింది. దింతో హుటాహుటినా ప్రభుత్వ వైద్యశాలకు తరలించి ఎక్స్ రే అనంతరం చికిత్స నిర్వహించారు. దేవస్థానం పాలక మండలి చైర్మన్ అన్నపరెడ్డి రామదాసు వెంటనే స్పందించి రూ.2 వేలు బాపనమ్మకు అందచేశారు.

వరికుప్పలను పరిశీలించిన అధికారులు

విశాలాంధ్ర-పెదపారుపూడి : జేసీ ఆదేశాల మేరకు మండలంలో మిగిలిపోయిన వరికుప్పలను ఆర్బికే ప్రత్యేక అధికారులు మార్క్ఫెడ్ డిఎం మురళి కిషోర్ యలమర్రుకు డిస్టిక్ ఫైర్ ఆఫీసర్ శంకర్రావు, చినపారుపూడికి ఏ ఈ పి ఆర్ వీరస్వామి, పెదపారుపూడికి ఎస్ఈ ఆర్ డబ్ల్యు ఎస్ డిస్టిక్ ఇంజనీర్ రాజు, భూషణగుళ్ళ ఆర్ బి కే పరిధిలోని మిగిలిపోయిన వరికుప్పలను పరిశీలించి నివేదిక తయారు చేసినట్లు అగ్రికల్చరల్ ఏవో ఆంజనేయరావు ఒక ప్రకటనలో గురు వారం తెలిపారు. ఈ సందర్భంగా ఏఓ మాట్లాడుతూ మండలం మొత్తంగా 164 మంది రైతులకు, 1301 ఎకరం నూర్పు కానివి గుర్తించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో టీ. సీతామహాలక్ష్మి, మండల ఈవో పి ఆర్ డి ఎం. నాగిరెడ్డి, పెదపారుపూడి పి ఏ సి ఎస్ సెక్రటరీ నాగరాజు, ఎం పీ డీ వో కార్యాలయ ఏవో రమణారావు, తదితరులు పాల్గొన్నారు. అనంతరం వెంట్రప్రగడ లేఔట్లలో నిర్మిస్తున్న హౌసింగ్ ఇళ్లను ఆ సచివాలయ ప్రత్యేక అధికారులు నాగిరెడ్డి, రమణారావు, మండల హౌసింగ్ ఏఈ మల్లికార్జునరావు పరిశీలించారు.

చోరగూడిలో పశువులపాక దగ్ధం

విశాలాంధ్ర-పమిడిముక్కల : చోరగూడి గ్రామంలో బుధవారం రాత్రి జరిగిన అగ్ని ప్రమాదంలో అమ్మిరెడ్డి పెదనాగేశ్వరరావుకు చెందిన ఐదు ఎకరాల గడ్డివామి ఒక పశు వులపాక దహనం కాగా రెండు గేదెలకి తీవ్ర గాయాలయ్యాయి, సదరు గ్రామానికి చెందిన లంకా కోటేశ్వరరావు అనే కౌవుల రైతుకి చెందిన 40 సెంట్లు ధాన్యం కుప్ప అగ్నికి ఆహుతి అయింది.కాగ 40సెంట్ల వరిగడ్డి వామి దగ్ధమైంది.మొవ్వ అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపు చేశారు.మొత్తం మీద నష్టం ఆరు లక్షలు ఉంటుందని అంచనా వేశారు.

హమాలీలకు పని భద్రత కల్పించాలి

పౌరసరఫరా శాఖలో డైరెక్టు మూమెంట్ పైలెట్ ప్రాజెక్టు రద్దు చేయాలి : ఎస్.వెంకట సుబ్బయ్య

విశాలాంధ్ర-విజయవాడ : పౌరసరఫరాశాఖలో బఫర్ గోడౌన్‌ల నుంచి నేరుగా డీలర్ షాపులకు బియ్యం సరఫరా చేయటం కోసం కాకినాడ, శ్రీకాకుళం జిల్లాలో చేపట్టిన పైలెట్ ప్రాజెక్టును రద్దు చేయాలని ఆంధ్రప్రదేశ్ సివిల్ సప్లయిస్ హమాలీ (ముఠా) వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.వెంకట సుబ్బయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం ఎన్టీఆర్ జిల్లా జాయింట్ కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. అనంతరం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ సివిల్ సప్లయి కార్పొరేషన్ పరిధిలోని మండల స్టాకు పాయింట్ల వద్ద గత 36 సంవత్సరాలుగా లోడింగ్, అన్‌లోడింగ్ పనులు హమాలీ కార్మికులు చేస్తున్నారని తెలిపారు. పీడీఎస్ ద్వారా ప్రజలకు ఆహార ధాన్యాలు అందించే పని కావటం వల్ల గత ప్రభుత్వాలు ఎలాంటి మార్పులు చేయకుండా నిర్వహించారన్నారు. ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వం బఫర్ గోడౌన్‌ల నుంచి డీలర్‌షాపులకు డైరెక్ట్‌గా బియ్యం సరఫరా చేయాలని నిర్ణయించటం వల్ల హమాలీలు ఉపాధి కోల్పోతారని చెప్పారు. మొదటి విడతగా కాకినాడ, శ్రీకాకుళం జిల్లాలో పైలెట్ ప్రాజెక్టుగా ప్రారంభించారని రెండవ విడతలో ఇతర జిల్లాలలో కూడా అమలు చేయటానికి చేస్తున్న ప్రయత్నాలను తాము వ్యతిరేకిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే సివిల్ సప్లయ్ వారు రూ.5వేల పీఎఫ్ ఇవ్వటం జరిగిందన్నారు. నేరుగా సరఫరా చేసే విధంగా అమలైతే హమాలీలు ఉపాధి పోతుందని, పీఎఫ్ ద్వారా వచ్చే ఫించన్ రాకుండా పోతుందని తద్వారా అనేక ఇబ్బందులు వస్తాయని ఆందోళన వ్యక్తం చేశారు. అందువల్ల పైలెట్ ప్రాజెక్టును రద్దు చేయాలని డిమాండ్ చేశారు. మండల స్టాకు పాయింట్ల ద్వారానే ఎగుమతి, దిగుమతి నిర్వహించాలన్నారు. పౌరసరఫరా శాఖలో కొత్త కొత్త విధానాలు తీసుకువచ్చి వ్యవస్థను గందరగోళం చేయవద్దన్నారు. సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ హమాలీలకు పని భద్రత కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ గొల్లపూడి మేస్త్రీ తాతయ్య, నందిగామ మేస్త్రీ పి.పేతురు, కంచికచర్ల మేస్త్రీ కె.పోలేశ్వరరావు, విస్సన్నపేట మేస్త్రీ ఎం.బుజ్జి పాల్గొన్నారు.

ప్రజలకు అత్యంత చేరువుగా మెరుగైన వైద్యం: కలెక్టర్ ఢిల్లీరావు

విశాలాంధ్ర-వీరులపాడు: వైద్యాన్ని ప్రజల చేరువుకు తీసు కురావాలని ఉద్దేశంతోనే ఫ్యామిలీ ఫిజీషియన్ కాన్సెప్ట్ కార్యక్రమాన్ని ప్రభుత్వం తీసుకువచ్చినట్లు ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు పేర్కొన్నారు. వీరులపాడు మండలం నరసింహారావు పాలెం గ్రామంలో వైయస్సార్ విలేజ్ క్లినిక్‌ని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు, ఎమ్మెల్యే మొండితోక జగన్ మోహన్ రావులు గురువారం ప్రారంభించారు. అనంతరం ఫ్యామిలీ ఫిజీషియన్ కాన్సెప్ట్ (ఫ్యామిలీ డాక్టర్) కార్యక్రమం పై అవగాహన సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమం సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మొండితోక జగన్మోహన్ రావు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ అత్యధిక ఆసుపత్రులు ఉన్న రాష్ట్రంగా, ఆసుపత్రుల్లో ఎక్కువ పడకలు ఉన్న రాష్ట్రంగా మొదటి స్థానంలో ఉన్నందుకు మనకు గర్వకారణం అని ఆనందం వ్యక్తం చేశారు. కలెక్టర్ ఢిల్లీరావు మాట్లాడుతూ గ్రామాల్లోని పేద ప్రజలకు వైయస్సార్ విలేజ్ హెల్త్ సెంటర్ నుండి ప్రజలకు అత్యంత చేరువలో వైద్యాన్ని ప్రభుత్వం అందిస్తున్నట్లు, ఈ హెల్త్ సెంటర్ల లో బిఎస్సీ నర్సింగ్ అర్హత గల వారిని మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్ గా ఎల్లవేళలా హెల్త్ అండ్ వెల్నెస్ సెంటర్ నందు అందుబాటులో ఉండే విధంగా ఏర్పాట్లు చేసామని తెలిపారు. జిల్లా వైద్య ఆరోగ్య అధికారి సుహాసిని 'ఫ్యామిలీ ఫిజీషియన్ కాన్సెప్ట్' గురించి గ్రామస్తులకు క్షుణ్ణంగా తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బొమ్మిశెట్టి దుర్గాదేవి, ఆర్డీవో రవీంద్రబాబు, ఎంపీపీ కోటేరు లక్ష్మి, జడ్పిటిసి సభ్యురాలు కీర్తి సౌజన్య, షేక్ కార్పొరేషన్ డైరెక్టర్ షహనాజ్ బేగం, ఎంపీడీవో అరుంధతి దేవి, డాక్టర్ గౌతమ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర ఎన్టీఆర్ జిల్లా

అరసం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా రేపాక

విశాలాంధ్ర-తిరువూరు: అభ్యుదయ రచయితల సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడి గా విశ్రాంత హిందీ ఉపాధ్యాయుడు, దక్షిణ భారత హిందీ ప్రచారసభ గ్రేడ్-1 ప్రచారక్ రేపాక రఘునందన్ నియమితులయ్యారు. అభ్యుదయ రచయితల సంఘం ఎన్టీఆర్ జిల్లా ప్రథమ మహాసభ బుధవారం సాయంత్రం విజయవాడలో రాష్ట్ర కార్యదర్శి, కేంద్ర సాహిత్య అకాడమీ తెలుగు సలహా మండలి సభ్యుడు వల్లూరి శివప్రసాద్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా తిరువూరు రచయితల సంఘం ప్రధాన కార్యదర్శి రేపాక రఘునందన్ రచించిన ప్రతిజ్ఞ రూపకర్త పైడిమర్రి పుస్తకాన్ని శివప్రసాద్ ఆవిష్కరించారు. ప్రతిజ్ఞ రచయిత పేరును అందరికీ తెలిసేలా కృషి చేస్తున్న రఘునందన్ కు అభినందనలు తెలిపారు. అనంతరం అరసం నూతన కార్యవర్గ ఎన్నిక జరుగగా అధ్యక్షుడిగా కొప్పర్తి రాంబాబు, ప్రధాన కార్యదర్శి గా పరుచూరి అజయ్ కుమార్, ఉపాధ్యక్షులుగా మోదుమూడి మురళి, సరికొండ నరసింహ రాజు, కార్యదర్శులు గా మోతుకూరి అరుణ్ కుమార్, రేపాక రఘునందన్ తో సహా మరో ఐదుగురిని కార్యవర్గ సభ్యులుగా ఎన్నికయ్యారు. తిరువూరులో సాహిత్యాభివృద్ధికి కృషి చేస్తున్న రేపాక రఘునందన్, సరికొండ నరసింహ రాజు లను పలువురు సాహితీ ప్రియులు అభినందించారు.

పదవ తరగతి పరీక్ష కేంద్రాలను పరిశీలించిన డీసీపీ మేరీ ప్రశాంతి

విశాలాంధ్ర-కంచికచర్ల/ నందిగామ/ పెనుగంచిప్రోలు : పదవ తరగతి పరీక్షల్లో భాగంగా గురువారం హిందీ పరీక్ష క్రమం లో కంచికచర్ల, నందిగామ, జిల్లా పరిషత్ హైస్కూల్ పరీక్ష కేంద్రంతో పాటు మరికొన్ని పరీక్ష కేంద్రాలను తనిఖీ నిర్వహించారు. విద్యార్థులు ప్రశాంతమైన వాతావ రణంలో సకల సౌకర్యాలతో పరీక్ష నిర్వహిస్తున్నారని, ప్రత్యేక తనిఖీ బృందాలు కూడా తిరుగుతున్నారని ఎక్కడ ఇబ్బంది పడకుండా కాపీంగ్ జరగకుండా విద్యార్థులు ప్రశాంత వాతావరణంలో పరీక్షల నిర్వహిస్తున్నారని డిసిపి మేరి ప్రశాంతి తెలిపారు. అదే విదంగా పెనుగంచిప్రోలులోని పరీక్షా కేంద్రాలను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ నాగేశ్వర్ రెడ్డి,సిఐ నాగేంద్ర కుమార్ సతీష్, ఎస్ఐ హరి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి గడపకు సంక్షేమాన్ని తీసుకెళ్లాలి : విప్ ఉదయభాను

విశాలాంధ్ర-జగ్గయ్యపేట : భారతదేశ చరిత్రలో ఏ రాష్ట్రంలో అమలు చేయని విధంగా యువ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రతి గడపకు తీసుకెళ్లి వివరించాల్సిన గురుతర బాధ్యత జే.సి.ఎస్ కన్వీనర్లు,గృహ సారథులదే అని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వవిప్, ఎమ్మెల్యే సామినేని ఉదయభాను పేర్కొన్నారు. ఈ నెల 7వ తేదీ నుండి జగనన్నే మా భవిష్యత్తు..మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం జరగనున్న దృష్ట్యా గురువారం నాడు జగ్గయ్యపేట పట్టణం బి కన్వెన్షన్ నందు జగ్గయ్యపేట,పెనుగంచిప్రోలు,వత్సవాయి,ఏటి పట్టు గ్రామాల మండలాల సచివాలయాల కన్వీనర్లు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతలతో ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను,యువ నాయకులు సామినేని వెంకట కృష్ణ ప్రసాద్ బాబు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయభాను మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేసే కార్యక్రమాలను బ్రోచర్లు, కరపత్రాల ద్వారా ప్రజల వద్దకు తీసుకువెళ్లి అందజేయడం ద్వారా గత ప్రభుత్వం చేసిన వైఫల్యాలు మన ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని,సంక్షేమాన్ని వారికి గుర్తు చేస్తూ వారితో మమేకమయ్యేలా సచివాలయ కన్వీనర్లు,గృహ సారథులు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు, మార్కెట్ యార్డు చైర్మన్ ముత్తినేని విజయ శేఖర్, ఎన్టీఆర్ జిల్లా యూత్ ప్రెసిడెంట్ కొరివి చైతన్య, మండలల సచివాలయాల కన్వీనర్లు దొంగల జానకి రామయ్య,కన్నమాల శామ్యూల్, లేళ్ల నాగేందర్ రెడ్డి,దేవినేని నాగేశ్వరరావు,ఎంపీపీలు, జడ్పీటీసీలు, ఎంపీటీసీలు,కార్పొరేషన్ డైరెక్టర్లు, మండల గ్రామ పార్టీ అధ్యక్షులు,వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు,ముఖ్య నాయకులు, సచివాలయ కన్వీనర్లు తదితరులు పాల్గొన్నారు.

ఈద్గా వద్ద ముసాఫిర్ ఖానా నిర్మాణ పనులకు శంకుస్థాపన

విశాలాంధ్ర-జగ్గయ్యపేట : పేద ముస్లింలు ఎవరైనా అద్దె ఇళ్లలో ఉంటూ చనిపోతే వారి చివరి కార్యక్రమాలు నిర్వహించడం కోసం ఇబ్బందులు పడుతున్నారని గమనించిన మాజీ ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య బలుసుపాడు రోడ్డు లో వున్న దర్గా వద్ద ముసాఫిర్ ఖానా ఏర్పాటు చేస్తామని ఇచ్చిన హామీ మేరకు గురువారం ముసాఫిర్ ఖానా పనులకు శంకుస్థాపన చేశారు. ఆయన మాట్లాడుతూ ఏ పేద ముస్లిం అయిన చనిపోయిన తర్వాత వారి కార్యక్రమాలు ఈ ముసాఫిర్ ఖానాలో ఉచితంగా చేసుకోవచ్చు అని అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ముస్లిం మైనారిటీ అధ్యక్షుడు షేక్ సత్తార్, ముస్లింపెద్దలు బాబు, జిల్లా తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి సయ్యద్ అన్వర్ పాల్గొన్నారు.

పల్లె గడపకు ఫ్యామిలీ డాక్టర్

విశాలాంధ్ర-పెనుగంచిప్రోలు : ఆరోగ్య ఆంధ్రప్రదేశ్లో భాగంగా ప్రతి గడపకు వైద్య సేవలు అందించాలనే సదుద్దేశంతో ప్రతి గ్రామానికి ఫ్యామిలీ డాక్టర్ ప్రోగ్రాం ని ఏర్పాటు చేసినట్టు అనిగండ్లపాడు సర్పంచ్. జ్యోతి బ్రాహ్మం పేర్కొన్నారు. గురువారం అనిగండ్లపాడులో ఫ్యామిలీ డాక్టర్ ప్రోగ్రాంలో భాగంగా 104 వాహనాన్ని సర్పంచ్ జ్యోతి బ్రాహ్మం ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రతి పేదవానికి ఆరోగ్యశ్రీ ద్వారా కార్పొరేట్ వైద్య సేవలు అందించి చరిత్ర సృష్టించారని కాగా ఆయన వారసుడు ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి మరొక అడుగు ముందుకు వేసి ప్రజల వద్దకే వైద్య సేవలు అందించాలని ఫ్యామిలీ డాక్టర్ ప్రోగ్రామ్ ఏర్పాటు చేసినట్టు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. వచ్చిన రోగులను పరీక్షలు చేసి ఉచ్చితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సుజనీ, ఆరోగ్య శాఖ సిబ్బంది, యలమందల. నరసింహారావు పాల్గొన్నారు.

టాటా ప్లేలో తెలుగు క్లాసిక్స్

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): ఐకానిక్ పాత తెలుగు సినిమాల మాయాజాలాన్ని మళ్లీ ప్రేక్షకుల ముందుకు తీసుకువస్తూ, భారతదేశంలోని ప్రముఖ కంటెంట్ పంపిణీ, డీటీహెచ్ ప్లాట్‌ఫారాలలో ఒకటైన టాటా ప్లే, దాని కొత్త విలువ ఆధారిత సేవ తెలుగు క్లాసిక్‌లను ప్రారంభించి, తన ప్రాంతీయ ప్రాబల్యాన్ని విస్తరించుకుంటోంది. క్లాసిక్ చిత్రాలకు అంకితమైన ఈ ప్లాట్‌ఫామ్ వీక్షకులను 50ల నుంచి 90ల నాటి తెలుగు సినిమాల కాలానికి తీసుకువెళుతూ, బంగారు సినిమా మాయాజాలాన్ని పునఃసృష్టిస్తుంది. టాటా ప్లే తన క్లాసిక్ పోర్ట్‌ఫోలియో సమర్పణను బలోపేతం చేసుకోవాలని లక్ష్యంగా పెట్టుకుంది. 80-90ల కాలానికి చెందిన ఎవర్‌గ్రీన్ ఇంగ్లీష్ షోల కోసం టాటా ప్లే హిట్‌లతో పాటు హిందీ వినోదం కోసం ఇప్పటికే క్లాసిక్ టీవీ, క్లాసిక్ సినిమాలను కలిగి ఉంది. ఇప్పుడు ఈ ప్రస్తుత ఆఫర్ ద్వారా తెలుగు ప్రేక్షకులను మరింత అలరించనుంది.

యూపీఎస్సీ పరీక్షలకు సిద్ధం చేయాలి : కలెక్టర్

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : యూపీఎస్సీ ద్వారా నిర్వహించే నేషనల్ డిఫెన్స్ అకాడమీ, నావల్ అకాడమీ, కంబైన్డ్ డిఫెన్స్ సర్వీసెస్ పరీక్షలకు అన్ని ఏర్పాట్లుతో పరీక్ష కేంద్రాలను సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు అధికారులను ఆదేశించారు. ఈ నెల 4న నిర్వహించే కంబైన్డ్ డిఫెన్స్ సర్వీసెస్, నేషనల్ డిఫెన్స్ అకాడమీ, నావల్ అకాడమీ పరీక్షలకు చేపట్టాల్సిన ఏర్పాట్లుపై శుక్రవారం స్థానిక కలెక్టర్ కార్యాలయంలో ఆయా కళాశాలల ప్రిన్సిపల్స్, లైజన్ ఆఫీసర్లతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1075 మంది హాజరయ్యే యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమీషన్ నిర్వహించే నేషనల్ డిఫెన్స్ అకాడమీ, నావల్ అకాడమీ పరీక్షలకు కాకరపర్తి భావనారాయణ కళాశాల, ఆంధ్రలయోలా ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాల, పొట్టి శ్రీరాములు చలువాది మల్లికార్జునరావు కళాశాలల్లో కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ నెల 4న ఉదయం 10.00 నుండి 12.30 వరకు, మధ్యాహ్నం 2 నుండి 4.30 వరకు పరీక్షలు నిర్వహిస్తారన్నారు. పరీక్షల నిర్వహణకు 102 మంది ఇన్విజిలేటర్లు, నలుగురు లైజన్ ఆఫీసర్లు ఆరుగురు అసిస్టెంట్ సూపర్‌వైజర్లుగా నియమించామన్నారు. సిద్ధార్థ మహిళ కళాశాలలో 393 మంది అభ్యర్థులకు ఈ నెల 4న ఉదయం 9 నుండి 11.30 గంటల వరకు మధ్యాహ్నం 12 నుండి 2 గంటల వరకు పరీక్షలు నిర్వహిస్తారన్నారు. పరీక్షలు నిర్వాహణకు ఇద్దరు లైజన్ ఆఫీసర్లు, 5 అసిస్టెంట్ సూపర్‌వైజర్లు, 80 మంది ఇన్విజిలేటర్లు విధులు నిర్వర్తిస్తారన్నారు. స్ట్రాంగ్ రూమ్ నుండి పరీక్ష కేంద్రాలకు ఓఆర్ఎం షీట్లు, బుక్‌లెట్లు తరలించేందుకు, పరీక్ష కేంద్రాల వద్ద పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పరీక్ష నిర్వహణను ఎప్పటికప్పుడు పరిశీలించేందుకు సబ్ కలెక్టర్ కార్యాలయంలో ప్రత్యేకంగా కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామన్నారు. ఎటువంటి లోటు పాట్లు లేకుండా పరీక్షలను సజావుగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో డీఆర్‌వో కే.మోహన్‌కుమార్, యూపీఎస్సీ అబ్జర్వర్ మహాబూబ్ రజా, ఆయా కళాశాలల ప్రిన్సిపల్స్, లైజన్ ఆఫీసర్లు, అసిస్టెంట్ సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

ఫ్యామిలీ డాక్టర్ ప్రారంభోత్సవం

విశాలాంధ్ర-తిరువూరు: ఆర్థిక వెసులుబాటు లేని నిరుపేదలకు సత్వర వైద్యసేవలు అందించడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమాన్ని తిరువూరు ఎమ్మెల్యే కొక్కిలిగడ్డ రక్షణ నిధి బుధవారం ప్రారంభించారు. ఎన్టీఆర్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ప్రోగ్రామింగ్ అధికారి డాక్టర్ మాధవి, తిరువూరు జడ్పీటీసీ యర్రమల రామచంద్ర రెడ్డి, తిరువూరు ఎంపీపీ గద్దల భారతి, ఆంజనేయపురం గ్రామ సర్పంచ్ మామిడి కుటుంబరావు, లక్ష్మీపురం ఎంపీటీసీ మామిడి కోటేశ్వరి, చౌటపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య అధికారి కళ్యాణ్ చక్రవర్తి, లక్ష్మీపురం పి.ఎ.సి.యస్ చైర్మన్ తాళ్లూరి నవీన్ కుమార్, టేకులపల్లి పి.ఎ.సి.యస్ ముక్కామాల సీతారామయ్య, చిట్యాల గ్రామ పార్టీ నాయకులు కొల్లి నాని, రేలంగి మాచర్ల, సచివాలయ చైర్మన్ పొన్నూరు నాగేశ్వరరావు, ఆంజనేయపురం గ్రామ పార్టీ ప్రెసిడెంట్ జమలయ్య, ఎంపిడివో నాగేశ్వరరావు, గ్రామ సచివాలయం సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు. ఫ్యామిలీ డాక్టర్ వైద్యసేవలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే రక్షణ నిధి కోరారు.

అంకమ్మ, రమణమ్మల తిరునాళ్ల

విశాలాంధ్ర-వీరులపాడు: అంకమ్మ ,రమణమ్మ గ్రామ దేవతల తిరునాళ్ల గురువారం వీరులపాడు మండలం జయంతి గ్రామంలో ముగిశాయి.గత ఆదివారం గుడి నుండి బయటకు తీసిన ఉత్సవ విగ్రహాలను మునుసూబు ఇంటి నందు ఒకరోజు, మరుసటి రోజు గ్రామపంచాయతీ నందు నిద్ర చేస్తూ గురువారం రోజుకు అంకమ్మ ,రమణమ్మ ల దేవాలయం కు చేరుకొన్నాయి. గురువారం ఉదయం మహిళలు బోనాలతో ఊరంతా తిరిగి దేవాలయంలో బోనాలు సమర్పించుకున్నారు. సాయంత్రం సిరుమాను కార్యక్రమం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ ఆచారాన్ని గ్రామ ప్రజలు ప్రతి ఏటా నిర్వహిస్తూ భక్తిశ్రద్ధలతో తిరుణాలను నిర్వహిస్తారు.దేవాలయ కమిటీ కోలాటం ఏర్పాటు చేయడంతో తిరునాళ్ల ఉత్సాహంగా సాగింది.

ప్రతిభా కళాశాలలో ప్రవేశాలకు దరఖాస్తులు

విశాలాంధ్ర-విస్సన్నపేట టౌన్: జిల్లా గిరిజన సంక్షేమశాఖ ఆధ్వర్యంలో కొండపర్వ గ్రామంలో నిర్వహిస్తున్న ప్రతిభా కళాశాలలో 2023-24 విద్యాసంవత్సరంలో ఎంపీసీ, బైపీసీ విభాగాల్లో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు గిరిజన గురుకుల విద్యాలయాల జిల్లా సమన్వయాధికారి జి.జాన్సన్ దేవరాజ్ తెలిపారు. ప్రస్తుతం పదవ తరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థినులు ఏప్రియల్ 18వ తేదీలోగా ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు. ఇతర వివరాలకు 9491110211 నెంబరును సంప్రదించాలని ఆయన సూచించారు.

పది విద్యార్థుల అసౌకర్యంపై ఫిర్యాదు

పది విద్యార్థులకు ఏర్పాటు చేసిన కుర్చీలు

విశాలాంధ్ర-విస్సన్నపేట టౌన్: ప్రస్తుతం నిర్వహిస్తున్న పదవ తరగతి పరీక్షల్లో విద్యార్థులకు అసౌకర్యంగా ఉన్న కుర్చీలు ఏర్పాటు చేశారని పేర్కొంటూ కొందరు విద్యార్థుల తల్లిదండ్రులు అధికారులకు ఫిర్యాదు చేశారు. గ్రామంలోని సెయింట్‌థెరిస్సా పాఠశాలలో పరీక్షలు రాసేందుకు హాజరైన విద్యార్థులకు 1,3 నెంబరు గదుల్లో కేవలం కుర్చీలు వేసి, డెస్కులు ఏర్పాటు చేయలేదని తమ ఫిర్యాదులో పేర్కొన్నారు. చంద్రుపట్ల గ్రామానికి చెందిన భూక్యా రామ్మూర్తి నాయక్ అనే వ్యక్తి తమ కుమారునితో సహా పలువురు విద్యార్థులు అసౌకర్యం ఎదుర్కొంటున్న విషయాన్ని తొలి పరీక్ష రోజే పాఠశాల చీఫ్ ఎగ్జామినర్‌కు తెలిపానని, పట్టించుకోకపోవటంతో గురువారం ఎమ్యీవో సిహెచ్.రామకృష్ణకు ఫిర్యాదు చేసినట్లు వివరించారు.

ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం ప్రారంభం

విశాలాంధ్ర-విస్సన్నపేట టౌన్: విస్సన్నపేట మండలంలో గురువారం వైసీపీ నేతలు, ప్రజాప్రతినిధులు ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. మండలంలోని కొండపర్వ గ్రామంలో చేపట్టిన ఈ కార్యక్రమాన్ని జడ్పీటీసీ సభ్యుడు బీమిరెడ్డి లోకేశ్వరరెడ్డి లాంచనంగా ప్రారంభించగా, ఎంపీపీ పిల్లి మెర్సీ వనజాక్షి, సర్పంచి గొట్టిపూళ్ల రమేష్, వైస్ ఎంపీపీ గాజుల శ్రీనివాసరావు, డీసీసీబీ సభ్యురాలు బి.రాణి, వైసీపీ నేత అనుమోలు శివాజీ, పీఏసీఎస్ అధ్యక్షుడు గొట్టిపూళ్ల చంద్రశేఖర్ హాజరయ్యారు.

'డయాలసిస్' పెన్షన్ అందజేసిన సర్పంచ్ వేల్పుల

విశాలాంధ్ర-పెనుగంచిప్రోలు : పెనుగంచిప్రోలు గ్రామానికి చెందిన చింతల వెంకటేశ్వరరావుకి మంజూరైన పెన్షన్ (డయాలసిస్) రూ.10 వేలను సర్పంచ్ వేల్పుల పద్మకుమారి గురువారం అందజేశారు. వార్డు సభ్యురాలు బండి నాగమణి. వెల్ఫేర్అండ్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్ కృష్ణ మోహన్. మహిళ సమాఖ్య అధ్యక్షురాలు కాకాని. పద్మ.సచివాలయ1 కన్వీనర్ చింతల నర్సమ్మ. గుంజి లక్ష్మణరావు. గృహసారది మంగ. మరియు వలంటీర్ దుర్గభవాని పాల్గోన్నారు.

జూడో ఫెడరేషన్ ఆఫ్ ఇండియా మాజీ కార్యదర్శి నామిశెట్టి వెంకట్, ఏ.పి. జూడో సంఘం మాజీ కోశాధికారి డీఎంఎం శేషగిరిలపై కేసు నమోదు

విశాలాంధ్ర-విజయవాడ (క్రైం): ఎ.పి జూడో సంఘంలో రూ.51 లక్షల ఫోర్జరీ సంతకాలతో దొంగలించిన మాజీ కార్యదర్శి వెంకట్ నామిశెట్టి, మాజీ కోశాధికారి డీఎంఎం శేషగిరిలపై అజిత్‌సింగ్‌నగర్ పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదైంది. 2018వ సంవత్సరం నుంచి గత ఏడాది నవంబర్ 23 వరకు కోశాధికారి అయిన బద్దుల శ్రీధర్ పిర్యాదు చేసిన యఫ్.ఐ.ఆర్ నమోదు చేయక పోవడంతో మార్చ్ 2023 న విజయవాడ కోర్ట్ ని ఆశ్రయించి ప్రైవేట్ కేస్ వేసి న్యాయం కోరడంతో సదరు కోర్ట్ వారు అజిత్ సింగ్ నగర్ పోలీసులకు కేసు నమోదు చేయాలని న్యాయస్థానం ఆదేశించింది. పోలీస్ ఏ1 గా వెంకట్ నామిశెట్టి, ఏ2 గా డి.యం.యం. శేషగిరిల పై కేసు నమోదైంది. జూడో సంఘం లో ఆర్థిక లావాదేవీలకు పాల్పడి క్రీడాకారుల భవిష్యత్ తో ఆటలాడిన వారి పై కేసు నమోదైందుకు న్యాయస్థానానికి, అజిత్ సింగ్ నగర్ పోలీసులకు బద్దుల శ్రీధర్ ధన్యవాదాలు తెలియజేసారు. సాప్ లో రాజమహేంద్రవరం చీఫ్ కోచ్ గా ఉన్న డి.యం.యం. శేషగిరి మీద సాప్ లోని అధికారులకు పిర్యాదు చేసిన ఎటువంటి విచారణ చేయకపోవడం బాధాకరం అన్నారు. సాప్ చైర్మన్ బైరెడ్డి సిద్దార్థరెడ్డి విసి అండ్ యండి హర్షవర్ధన్ ఒలంపిక్ సంఘం కార్యదర్శి ఆర్.కె పురుషోత్తం తో కలిసి క్రీడా సంఘాల మీద సమగ్ర విచారణ జరిపి ఇలాంటి వారి పై సరైన శిక్ష పడేలా, క్రీడా సంఘాలకు క్రీడాకారులకు న్యాయం జరిగేలా చూడాలని ప్రస్తుత ఏ. పి. జూడో సంఘం అధ్యక్షులు ఆనం రామ కిశోర్ రెడ్డి, కార్యదర్శి బద్దుల శ్రీధర్, కోశాధికారి చీనేపల్లి కిరణ్ కుమార్ లు కోరుతున్నారు.

పంజాబ్ కింగ్స్ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుతో ఈ ఐపీఎల్ 2023కి భాగస్వామ్యం కుదుర్చుకున్న హింద్ వేర్

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): ఏడాది 16వ ఐపీఎల్ మార్చి 31, 2023 నుంచి ప్రారంభమైంది. మరోవైపు బాత్రూమ్ పూర్తి పరిష్కారాలలో అగ్రగామిగా ఉంది హింద్వేర్ లిమిటెడ్. 2023 సీజన్ కోసం ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపిఎల్) - పంజాబ్ కింగ్స్, రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరులో రెండు అతిపెద్ద జట్లతో భాగస్వామ్యాన్ని ఈ సందర్భంగా ప్రకటించింది. ఈ సందర్భంగా హింద్వేర్ లిమిటెడ్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, బాత్ అండ్ టైల్స్ సుధాన్షు పోఖ్రాయాల్ మాట్లాడారు. ఆయన మాట్లాడుతూ మా బ్రాండ్ ఉనికిని బలోపేతం చేయడానికి అత్యంత పోటీతత్వ బాత్రూమ్ సొల్యూషన్స్ మార్కెట్లో వృద్ధిని పెంచడంలో మాకు సహాయపడుతుందని మేము విశ్వసిస్తున్నాము అని అన్నారు.

వేసవి కలెక్షన్ 2023ను విడుదల చేసిన సోచ్

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): భారతదేశంలో అతిపెద్ద అకేషన్, ఈవెనింగ్ వేర్ బ్రాండ్, సోచ్ తమ తాజా స్ప్రింగ్‌సమ్మర్ కలెక్షన్ 2023 ను విడుదల చేసింది. సోచ్ విడుదల చేసిన ఈ నూతన కలెక్షన్కు సంప్రదాయ భారతీయ కళలు,చేతిపనులు స్ఫూర్తి. గుజరాత్లోని అతి క్లిష్టమైన మ్యురల్ క్రాఫ్ట్ మొదలు, వినూత్నమైన నేత పద్ధతి ఇకత్ వరకూ ఈ కలెక్షన్ మంచి శ్రేణి కళారూపాలకు గుజరాత్లోని కచ్ ప్రాంతంలో కనిపించే లిప్పన్ మ్యురల్ క్రాఫ్ట్ స్ఫూర్తితో మ్యూజ్ ఆఫ్ మిర్రర్స్, సంప్రదాయ ఇకత్ నేత స్ఫూర్తితో ఇకత్ ఇంప్రెషన్స్ కలెక్షన్ వీటిలో ఉన్నాయి. సోచ్ స్ప్రింగ్ సమ్మర్ కలెక్షన్, ఈ సీజన్ స్ఫూర్తిని ఒడిసిపడుతుంది. ఈ కలెక్షన్లో చీరలు, సల్వార్ సూట్లు, కుర్తాలు, టునిక్స్, కుర్తా సెట్లు, లెహంగాలు, కఫ్తాన్స్ ఉన్నాయి. ఈ వేసవి కలెక్షన్లో సంప్రదాయ ప్రింట్స్, అతి సున్నితమైన డిజైన్లు భాగంగా ఉంటాయి. ఈ సమ్మర్ కలెక్షన్ ప్రారంభ ధర 798 రూపాయలు కాగా, అన్ని సోచ్ ఔట్ లెట్ల వద్ద లభ్యమవుతుందని ఆ సంస్థ పేర్కొంది.

పాస్‌పోర్ట్ పోయినది

అనుమోలు నిశాంత్, తండ్రి కృష్ణమోహన్ పేరున గల నెం. L5382991 భారత ప్రభుత్వ పాస్‌పోర్ట్ పుస్తకం మాచవరం డౌన్ సెంటర్‌లో జిరాక్స్ నిమిత్తం వెళ్తుండగా మార్గంమధ్యలో పోయినది. ఎవరికైనా దొరికిన యెడల ఈ క్రింది ఫోన్ నెంబర్‌కు తెలియజేయగలరు.

అనుమోలు నిశాంత్,
ఫ్లాట్ నెం. 109, ఇందిరా ఐకాన్,
పిన్నమనేని టీచర్స్ కాలనీ, కానూరు,
విజయవాడ -520 007.
9866110100, 7013550225

వృద్ధులను ఆదుకోండి

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): వృద్ధులను ఆదుకోవాలని డాక్టర్ బ్రహ్మా సోషల్ సర్వీస్ సొసైటీ పిలుపునిచ్చింది. గురువారం సింగ్ నగర్ వాంబె కాలనీలో మాతృదేవోభవ వృద్ధుల ఆశ్రమంలో డాక్టర్ బ్రహ్మా సోషల్ సర్వీస్ సొసైటి ఆధ్వర్యంలో అన్నదాన నిర్వహించారు. అన్నదాన సహకరించిన దాత జి.వెంకటేశ్వర రావు వారి మనవరాలు ప్రజ్ఞశ్రీ పుట్టిన రోజు సందర్భంగా ఈ అన్నదాన జరిపారు. ప్రతి ఒక్కరూ సేవా గుణం కలిగి ఉండి ఆనాద ఆశ్రమంలో వృద్ధులను అన్ని రకాలను ఆదుకోవాలని సూచించారు. సోసైటీ అధ్యక్షుడు డాక్టర్ బ్రహ్మా దేశం,ప్రధాన కార్యదర్శి కొండాయిగుంట రాము, ఉపాధ్యక్షులు మందా రాము, జి.వెంకటేశ్వర రావు, సి కోటేశ్వరరావు, ఫణి రాజు, యం సత్యనారాయణ, జి రమ్య. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని మాతృ దేవోభవ సంస్థ నిర్వహకురాలు దుర్గాభవానిని డాక్టర్ బ్రహ్మా దేశం సోషల్ సొసైటి కమిటి శాలువతో సత్కరించారు.

రూ. 99 ధరలో కేఎఫ్సీ చికెన్ రోల్

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): సరికొత్త కేఎఫ్సీ చికెన్ రోల్‌తో ధరల భారానికి అడ్డుకట్ట వేసేందుకు ముందుకు వచ్చారు. తాజా మెను ఆఫరింగ్ మీ క్రిస్పీ చికెన్ కోర్కెలను తీర్చేందుకు సరైన మార్గం. నమ్మశక్యం కాని ధర రూ.99 మాత్రమే. కేఎఫ్సీ చికెన్ రోల్‌లో ఓజీ హ్యాండ్ బ్రెడ్ మరింత క్రిస్పీ, జ్యూసీ చికెన్ స్ట్రిప్ ఉంటుంది. వేడిగా ఉండే, ఫ్లాకీ పరాటాతో చుట్టబడి, స్పైసీ గార్లిక్, నాష్‌విల్లే సాస్‌లు, క్రిస్పీ ఆనియన్‌లు ఉంటాయి. క్లాసిక్ చికెన్ రోల్ ధర రూ.99, డబుల్ చికెన్ రోల్ రూ.149లలో లభిస్తుంది. ఈ ఆహ్లాదకరమైన కొత్త ఐటెమ్ మీకు ప్రతి బైట్‌లోనూ చికెన్ ఇస్తుందని హామీ ఇస్తుంది.

ఐపీఎల్‌ను వేడుక చేయాల్సిందిగా క్రికెట్ అభిమానులను ఆహ్వానిస్తున్న పరిమ్యాచ్

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): నెంబర్ వన్ గేమింగ్ ప్లాట్‌ఫామ్, పరిమ్యాచ్ తమ ఉత్పత్తి శ్రేణిని క్రికెట్ నేపథ్యం జోడింపుతో శక్తివంతం చేసింది. ఐపీఎల్ యాక్షన్‌లో ఆటగాళ్లను తీసుకువెళ్లే రీతిలో తీర్చిదిద్దడం వల్ల అక్కడ వారు పోటీపడటం, అద్భుతమైన రివార్డులను అందుకోవడం, 60 లక్షల రూపాయల వరకూ బహుమతులు గెలుచుకోవడం చేయవచ్చు. నూతన క్రీడలను, మార్కెట్‌లు, స్ట్రీమ్స్‌ను అన్వేషించడం వల్ల వినియోగదారులు ఉచిత బెట్స్, ఉచిత స్పిన్స్, అవతార్స్, మరెన్నో అందుకోవచ్చు.

Y.V.RAO SIDDHARTHA COLLEGE OF EDUCATION
KANURU, VIJAYAWADA - 07, Ph : 0866-2583313, 8074468544
(Affiliated to Krishna University and recognised by NCTE, SRC, Bengaluru & Accredited with NAAC 'B' Grade)
(Sponsored by : Siddhartha Academy of General & Technical Education, Vijayawada-520010)

ADMISSION NOTIFICATION
Spot and 'B' CATEGORY SEATS in B.Ed. COURSE (NON-MINORITY)

Applications are invited from eligible candidates for admission into B.Ed. Course (Regular) under 'Spot' Left over seats under Category-A (convenor quota) and under Category-B (Management Quota) for the academic year 2022-2023 in Mathematics, Biological Sciences, Social Sciences, Physical Sciences and English Methodologies.

Application forms can be obtained from the office of the principal between 10:00 AM to 4:00 PM on all working days from 07-04-2023 to 10-04-2023. All filled-in-application forms shall reach the office of the principal by Post / person on or before 4:30 PM on 10-04-2023.

Vijayawada,
Dt. 06-04-2023.
Sd/-
SECRETARY & CORRESPONDENT

CERTIFICATE LOST

I, Shaik Tanveer Fathe Ahmed S/o. Shaik Nazeeruddin, age 33yrs R/o D.No.16-18, Moula Nagar, Back Side of D Mart. Gollapudi, Vijayawada Rural, NTR District, A.P. I Would to like inform to you that when My, B.Tech Completed Nirma Institute of Science and Technology, Jupudi. My B.Tech Completed in 2011. My Original Consolidated Marks Memo (CMM) Certificate No.is CMM NO. 00058706. Serial No.201003010709 is Lost, when I am travelling by bus from Gollapudi to West Ibrahimpatnam on Date 21.03.2023. Finders please contact :7396336903

CHANGE OF NAME

I, Ganji Mohan Babu S/o.(Late) Venkateswarlu, D.No.12-455/2/B, Near Aravinda School, Kunchanapalli Post, Tadepalli, Guntur Dist-522501, AP. Submit that my name was mentioned in pension payment order no 349198811817 and original PPO No. 08/14/B115991988 as Gangi Mohan Babu, but my actual name is **GANJI MOHAN BABU.** Hence both names are belongs to one and the same. and in my above mentioned PPO my wife's name is mentioned as Sakuntala Devi and her date of birth is also not mentioned, her actual name is **GANJI SAKUNTHALA DEVI** and her date of birth is **25-07-1960.**

మహారాజశ్రీ జిల్లా కంస్యూమర్ ఫోరమ్ విజయవాడ సందు

CC. 116/21

బిట్వీన్ :
దెక్కా నవీన్‌బాబు - కంప్లైనెంట్
మరియు
ఐకెఎఫ్ ఫైనాన్స్ లిమిటెడ్ మరియు ఇతరులు.
M/s. అమరావతి ఆటో ఫైనాన్స్,
#33-12-9, బోయపాటివారి వీధి, సీతారామపురం,
విజయవాడ -2. - అపోసిట్ పార్టీ నెం.2

పై సిసినందు పైన తెలిపిన 2వ అపోసిట్ పార్టీ వారికి నోటీసులు అందజేయు నిమిత్తం ది. 1-5-2023వ తేదీకి వాయిదా వేసినారు. కావున పైన తెలిపిన 2వ అపోసిటీ పార్టీవారు వాయిదా రోజు ఉదయం గం. 10.30ని.లు పై కంస్యూమర్ ఫోరమ్ ఎదుట స్వయంగాకాని అడ్వకేట్ ద్వారాకాని హాజరు అయ్యి వారికి గల ఆక్షేపణలు తెలుపుకొనవలయును. లేనియెడల, వారి పరోక్షమందు పై సిసి తీర్మానము కాబడునని ఇందమూలంగా తెలియజేయటమైనది.

(బై ఆర్డర్)
వాయిదా : 01-05-2023

విజయవాడ
ది : 4-4-23

శ్రీ సాయికిరణ్,
కంప్లైనెంట్ తరఫు
అడ్వకేట్, విజయవాడ.